సాక్షి
పశ్చిమగోదావరి
బుధవారం ॥ 29 ॥ నవంబర్ ॥ 2023



భక్తజనసంద్రమైన మద్దిక్షేత్రం

జంగారెడ్డిగూడెం రూరల్: శ్రీ మద్ది ఆంజనేయస్వామి క్షేత్రం మంగళవారం భక్తజన సంద్రమైంది. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి, స్వామివారిని దర్శించుకున్నారు.



గోపీనాథపట్నంను అభివృద్ధి చేస్తా

గోపీనాథపట్నంలోని భక్తాంజనేయస్వామి ఆలయాన్ని దివ్యక్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. 8లో ▸



మావుళ్లమ్మ హుండీ లెక్కింపు

భీమవరం(ప్రకాశం చౌక్): శ్రీ మావుళ్లమ్మ హుండీలను మంగళవారం లెక్కించగా రూ.50,74,641 ఆదాయం లభించినట్లు ఆలయ సహాయ కమిషనర్ తెలిపారు.

న్యూస్‌రీల్

దళితుల దైవం జగన్



గూడెంలో దళిత సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు

తాడేపల్లిగూడెం: సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ప్రాధాన్యత కలిగిన పదవులను దళితులకు ఇచ్చి గుర్తింపునిచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దళితులకు దైవంతో సమానమని పట్టణంలోని ఎన్‌జీఓ హోంలో మంగళవారం దళితులకు అందిస్తున్న సంక్షేమం, సామాజిక న్యాయం అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారు. మాలమహానాడు, ఎంఆర్‌పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సీఎం దళితులకు చేస్తున్న మేలు వివరించారు. ఇది పేదల ప్రభుత్వమని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు అన్నారు. దళిత ప్రజానీకానికి భరోసా సీఎం జగన్ అని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు తెన్నేటి కిషోర్ మాదిగ అన్నారు. దళితులకు మేలు చేస్తున్న సీఎం జగన్‌కు అండగా ఉండాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యుడు తెన్నేటి జగ్జీవన్ అన్నారు. కార్యక్రమంలో పొట్ల ఏడుకొండలు, వీరవల్లి సునీల్, కొల్లి రాజశేఖర్, చీకటిపల్లి గోపీ, ఎం.కిరణ్, డి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

1న విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలు

ఏలూరు (టూటౌన్): అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా డిసెంబరు ఒకటిన ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల విభిన్న ప్రతిభావంతులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఏలూరు ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకుడు రాకడ మణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన విభిన్న ప్రతిభావంతులు ఒకటో తేదీ ఉదయం 8 గంటలకు ఏలూరు కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఇండోర్ స్టేడియానికి రావాలన్నారు.

ట్రిపుల్ ఐటీలో నిజనిర్ధారణ కమిటీ విచారణ

నూజివీడు: ట్రిపుల్ ఐటీ నుంచి ఒక విద్యార్థిని ఈనెల 5న రాత్రి బయటకు వెళ్లి తిరిగి 6న ఉదయం 7 గంటల సమయంలో లోపలికి వచ్చిన విషయమై ఇన్‌చార్జి డైరెక్టర్ ఆచార్య ఎస్ఎస్ఎస్‌వీ గోపాలరాజు ముగ్గురు సభ్యులతో కూడిన నిజనిర్ధారణ కమిటీని నియమించారు. ఈ కమిటీ మంగళవారం బాలికల హాస్టల్‌కు చెందిన కేర్‌టేకర్‌లను, బాలికల చీఫ్ వార్డెన్‌ను, ప్రధాన గేట్ వద్ద ఉన్న సెక్యూరిటీ సిబ్బందిని విచారించింది. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన ఒక ఉద్యోగి తనకు అధికారం లేనప్పటికీ విద్యార్థిని బయటకు వెళ్లేందుకు సెలవు ఇవ్వడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ముగ్గురు గురుకుల సిబ్బంది సస్పెన్షన్

పెదవేగి: గురుకుల విద్యార్థి మృతిపై పూర్తి స్థాయి విచారణ జరిపిన అధికారులు ఇద్దరు రెగ్యులర్ సిబ్బందిని సస్పెండ్ చేశారు. ఒక పార్ట్‌టైం ఉపాధ్యాయుడిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు సాంఘిక గురుకుల విద్యాలయాల సమితి కార్యదర్శి మహేష్‌కుమార్ మంగళవారం చెప్పారు.



కైకలూరులో సామాజిక సాధికార యాత్రలో పాల్గొన్న జనసందోహం



సభలో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్, చిత్రంలో మంత్రి విడదల రజని, ఎంపీలు పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యేలు దూలం నాగేశ్వరరావు, తెల్లం బాలరాజు, పుప్పాల వాసుబాబు తదితరులు

కైకలూరు.. జన హోరు

- సామాజిక సాధికార బస్సు యాత్రలో కదం తొక్కిన ప్రజలు
- కార్యకర్తల్లో కొత్త జోష్. హోరెత్తిన 'జై జగన్' నినాదాలు
- జ్యోతిబా పూలేకు నివాళులర్పించిన నేతలు

కొల్లేరు ప్రాంతంలో సామాజిక సాధికార బస్సు యాత్రకు జనం నీరాజనం పట్టారు. ఊర్ల నుంచి తరలివచ్చిన అభిమానగణం.. బాటలన్నీ జన ఉప్పెనై కైకలూరు రణనినాదమై గర్జించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల చేతుల్లో వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపలాడింది. సాహో సంక్షేమ సారథి అంటూ నినాదాలు చేశారు. పార్టీ శ్రేణుల్లో అంబరాన్నంటిన ఉత్సాహం అడుగడుగునా కనిపించింది.

కైకలూరు: సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా కైకలూరులో ప్రజలు కదం తొక్కారు. నాలుగున్నరేళ్ల పాలనలో వైఎస్సార్‌సీపీ చేసిన మేలును తలచుకుని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలన్నీ నాయకుల వెనుకే అడుగులు వేశాయి. కొల్లేటి తీరాన కైకలూరు రహదారులన్నీ వైఎస్సార్‌సీపీ జెండాలతో నిండిపోయాయి. నాలుగు మండలాల నుంచి వేలాదిగా జనం తరలివచ్చారు. ముందుగా కైకలూరు సీతారామ ఫంక్షన్ హాలులో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పాలనను ఎండగట్టారు. అక్కడ నుంచి భారీ జనసందోహం మధ్య సాధికారిత బస్సు యాత్ర కిలోమీటరు దూరంలోని సంతమార్కెట్ దివంగత వైఎస్ విగ్రహం వద్దకు సాగింది. సంత మార్కెట్ నుంచి ఏలూరు రోడ్ చివర వరకు ప్రజలు బారులు తీరారు. అడుగడుగునా జనం పార్టీ జెండాలు చేతబూని జై జగన్ అంటూ నినదించారు.

కైకలూరు కెవ్వు కేక : సామాజిక సాధికార యాత్ర కైకలూరులో కెవ్వు కేక అన్న చందంగా సాగింది. డప్పు వాద్యాలతో హోరెత్తింది. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కుమారులు వినయ్, శ్యామ్ యాత్రను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేశారు. కొల్లేరు గ్రామాల నుంచి వ్యాన్‌లలో మహిళలు కైకలూరుకు వచ్చారు. దారిపొడవునా కిలోమీటరు మేర జనాలతో నిండిపోయింది. పోలీసులు ఏఎంసీ కార్యాలయం నుంచి వాహనాలను దారి మళ్లించారు. నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు



కైకలూరులో జరిగిన సామాజిక సాధికార యాత్రలో పాల్గొన్న జన సందోహంలో ఒక భాగం

హాజరయ్యారు. ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల నుంచి బస్సు యాత్రకు తరలివచ్చారు.

ఆకట్టుకున్న మంత్రుల ప్రసంగాలు

సామాజిక సాధికార యాత్రలో మంత్రుల ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి చిరునామాగా ముఖ్యమంత్రి జగన్ నిలుస్తున్నారన్నారు. కైకలూరులో బీసీ వర్గానికి చెందిన జయమంగళ వెంకటరమణకు ఎమ్మెల్సీ అందించిన ఘనత సీఎంకు దక్కుతుందన్నారు. గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ జగన్ కటౌట్ ఉంటేనే ఇన్ని వేల మంది జనం వచ్చారు. అసలు జగనే వస్తే సునామీ అని చెప్పడంతో జనం చప్పట్లు కొట్టారు. ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని మాట్లాడుతూ జనాలను చూస్తుంటే కొల్లేరు హోరెత్తినట్లుంది అని చెప్పడంతో ప్రజలు ఈలలు వేశారు. రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ.. బీసీలకు వైఎస్ జగన్ పాలనలో జరుగుతున్న మేలులను వివరించారు. ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోష్, ఎమ్మెల్సీ జయమంగళ వెంరటరమణ, ఉంగుటూరు, పోలవరం ఎమ్మెల్యేలు పుప్పాల వాసుబాబు, తెల్లం బాలరాజు, కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక, రాము, రాష్ట్ర వడ్డీలు కార్పొరేషన్ చైర్‌పర్సన్ గాయత్రీ సంతోషి, రాష్ట్ర క్షత్రియ, హౌసింగ్ కార్పొరేషన్ల డైరెక్టర్లు నంబూరి శ్రీదేవి, ఘంటా సంధ్య, రాష్ట్ర నాయకులు బొడ్డు నోబుల్, ముంగర నరసింహరావు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

సాధికారతను చేతల్లో చూపించారు

మంత్రి కారుమూరి

సాక్షి, భీమవరం: సామాజిక న్యాయం మాటల్లో కాదు.. చేతల్లో చేసి చూపించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. ఏలూరు జిల్లా కైకలూరులో మంగళవారం సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అధ్యక్షతన మంత్రి మీడియాతో మాట్లాడారు. గతంలో ఎవరూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను గుర్తించింది లేదని చెప్పారు. తన కేబినెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 70 శాతం పదవులతో పాటు ఐదింటిలో నాలుగు ఉప ముఖ్యమంత్రి పదవులను, 11 ఎమ్మెల్సీ పదవులను ఇచ్చిన గొప్ప సీఎం జగన్‌మోహన్‌రెడ్డిది అని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులోనూ ఆయా వర్గాల వారికే అగ్రపీఠం వేసి వారి జీవన ప్రమాణాలను ఎంతో మెరుగుపర్చారన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తే.. కుర్చీలు, ఫ్యాన్లు లేవంటూ ప్రతిపక్షం, ఎల్లో మీడియా చౌకబారు విమర్శలు చేస్తున్నాయని మంత్రి కారుమూరి మండిపడ్డారు. కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ తమ సామాజికవర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారని వివరించారు. బీసీ వర్గానికి చెందిన పిల్లి సుభాష్‌చంద్రబోస్, మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్యలను సీఎం వైఎస్ జగన్ రాజ్యసభకు పంపారన్నారు. చంద్రబాబు రాజ్యసభ ఎంపీ పదవులను వందల కోట్లకు అమ్ముకోవడం తప్ప బీసీలను ఏనాడైనా రాజ్యసభకు పంపించారా అని నిలదీశారు.



బస్సుయాత్రలో మంత్రులు కారుమూరి, జోగి రమేష్, ఎమ్మెల్యేలు డీఎన్నార్, బాలరాజు, ఎమ్మెల్సీ జయమంగళ



ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళను గజమాలతో సత్కరిస్తున్న కార్యకర్తలు



బస్సుయాత్రలో డప్పు కళాకారుల సందడి

విద్యుత్ ధగధగలు



ద్వారకాతిరుమల మండలంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



కొప్పాకలో సబ్‌స్టేషన్ శంకుస్థాపనలో ఎంపీ కోటగిరి, జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ, ఇన్‌చార్జి కలెక్టర్ లావణ్యవేణి



గణపవరం: సరిపల్లె విద్యుత్ ఉపకేంద్రం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

- ఉమ్మడి జిల్లాలో మూడు సబ్‌స్టేషన్లకు ప్రారంభోత్సవం
- మరో మూడు సబ్‌స్టేషన్లకు శంకుస్థాపనలు
- వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ద్వారకాతిరుమల/టి.నరసాపురం/పెదవేగి/గణపవరం: ఏలూరు జిల్లాలో పరిధిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మంగళవారం మూడు విద్యుత్ ఉప కేంద్రాలకు ప్రారంభోత్సవం, మూడు విద్యుత్ ఉప కేంద్రాలకు వర్చువల్‌గా శంకుస్థాపనలు చేశారు. ద్వారకాతిరుమలలో రూ.28.89 కోట్లతో, ఉంగుటూరు మండలం నల్లమాడులో రూ.22.62 కోట్లతో, టి.నరసాపురంలో రూ.60.20 కోట్లతో నూతనంగా నిర్మించిన 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ద్వారకాతిరుమల మండలంలోని వెంకటకృష్ణాపురంలో మంగళవారం జరిగిన ద్వారకాతిరుమల, నల్లమాడు, టి.నరసాపురం విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే తలారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే తలారి వాటికి సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ రంగ చరిత్రలో తొలిసారిగా రూ. 3,100 కోట్ల వ్యయంతో, రాష్ట్రంలోని 14 జిల్లాల్లో, 28 విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారన్నారు. అందులో ఇప్పటికే 12 విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలు పూర్తి కాగా వాటిని సీఎం వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారని, మరో 16 విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారన్నారు. వ్యవసాయ, పరిశ్రమలు, గృహ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ నిరంతరాయంగా అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యుత్ రంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు.

మూడు మండలాలకు తీరనున్న కష్టాలు

టి.నరసాపురం మండలంలో విద్యుత్ ఉప కేంద్రం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనాన్ని చేకూర్చనుంది. పోలవరం నియోజకవర్గంలోని టి.నరసాపురం మండలం, చింతలపూడి నియోజకవర్గంలోని చింతలపూడి, కామవరపుకోట మండలాల్లోని కొన్ని ప్రాంతాలకు ఈ సబ్‌స్టేషన్ నుంచి సేవలు అందనున్నాయి. సుమారు 2 లక్షల మంది లబ్ధి పొందనున్నారు.


రూ.139.66 కోట్లతో శంకుస్థాపన

పెదవేగి మండలం కొప్పాకలో రూ.139.66 కోట్లతో విద్యుత్ ఉప కేంద్రం శంకుస్థాపన కార్యక్రమంలో ఇన్‌చార్జి కలెక్టర్ బి.లావణ్యవేణి, ఎంపీ కోటగిరి శ్రీధర్, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ లోఓల్టేజీతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటు ద్వారా నాణ్యమైన విద్యుత్ పొందవచ్చన్నారు. ఏలూరు జిల్లాలో పారిశ్రామిక రంగానికి మెరుగైన నాణ్యమైన విద్యుత్‌ను అందించవచ్చని.. వ్యవసాయ రంగానికి పగటిపూట 9 గంటల నాణ్యమైన నిరంతర విద్యుత్ అందుతుందని తెలిపారు.

గణపవరం మండలం సరిపల్లెలో..

ఇచ్చిన హామీమేరకు గణపవరంలో విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి రూ.61 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఈ ప్రాంత ప్రజలు, ఆక్వా రైతులు రుణపడి ఉంటారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం గణపవరం మండలం సరిపల్లెలో రూ.61 కోట్లతో నిర్మించనున్న విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తాడేపల్లి నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వరదరాజపురం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, జిల్లా కలెక్టరు ప్రశాంతి పాల్గొన్నారు. కైకలూరు మండలం గోపవరంలో రూ.42.92 కోట్లతో సబ్ స్టేషన్‌కు వర్చువల్‌గా సీఎం జగన్‌మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

జనవరికి 15 వేల గృహాలు పూర్తవ్వాలి



అధికారులతో ఇళ్ల నిర్మాణాలపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

భీమవరం(ప్రకాశం చౌక్): జిల్లాలో రానున్న జనవరి నాటికి 15 వేల గృహాల నిర్మాణాలు పూర్తి చేసే లక్ష్యంతో పనిచేయాలని కలెక్టర్ ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో ఆమె పేదల ఇళ్ల నిర్మాణాలపై చేపట్టిన మెగా క్యాంపెయిన్ డ్రైవ్‌పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల పెద్ద ఎత్తున గృహ మహోత్సవాల్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరుపుకున్నామని, రెండో విడతగా ఫిబ్రవరిలో రాష్ట్ర వ్యాప్తంగా గృహ మహోత్సవాలు జరుపుకోవడానికి సన్నద్ధం కావాలన్నారు. మన జిల్లాకు సుమారు 15 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. లక్ష్యాన్ని 2024 జనవరి 24 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణల ప్రగతిలో మన జిల్లా ముందంజలో ఉండేలా అధికారులు కృషి చేయాలన్నారు. లబ్ధిదారులకు అవసరమైన సిమెంటు, స్టీలు, ఇసుక సిద్ధంగా ఉన్నాయని, బ్రిక్స్ సమకూర్చుకోవాలన్నారు. ప్రతి మండలంలో 100 గృహాల నిర్మాణాలు చేయగలిగిన ఒక బెస్ట్ లేఅవుట్‌ను సిద్ధం చేసి నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం గృహ నిర్మాణాలకు వాతావరణం పూర్తి అనుకూలంగా ఉందన్నారు. లబ్ధిదారులకు అవసరమైన రుణ సదుపాయాలు సమకూర్చేందుకు డీఆర్డీఏ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చీఫ్ ఇంజనీర్ జీవీ ప్రసాద్ మాట్లాడుతూ గత సీజన్‌లో ఇళ్ల నిర్మాణాల్లో జిల్లాను ముందంజలో ఉంచారని, అదేవిధంగా రెండో విడత గృహ నిర్మాణ లక్ష్యాన్ని కూడా సకాలంలో పూర్తిచేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. సమావేశంలో డీఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, హౌసింగ్ పీడీ డా.ఆర్సీ ఆనంద్ కుమార్, డీఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ప్రత్యేక అధికారులుగా ఆర్డీఓలు

భీమవరం ప్రకాశం చౌక్: జిల్లాలోని మున్సిపాలిటీలకు ఆర్డీఓలను ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. భీమవరం మున్సిపాలిటీకి భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసులురాజును నియమించారు. అలాగే తాడేపల్లిగూడెం మున్సిపాలిటీకి తాడేపల్లిగూడెం ఆర్డీవోను నియమించారు. పాలకొల్లుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌ను నియమించారు.

గోపీనాథపట్నంను దివ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తా

- దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ
- రెండో రోజు కొనసాగిన భక్తాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు



హోమం పూజల్లో పాల్గొన్న మంత్రి, కొట్టు సత్యనారాయణ, సాదినికుమారి దంపతులు

ఉంగుటూరు: గోపీనాథపట్నంలోని భక్తాంజనేయస్వామి ఆలయాన్ని దివ్యక్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు కార్యక్రమాల్లో కొట్టు సత్యనారాయణ, సాదిని కుమారి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో పట్టాభిషేక సీతారామలక్ష్మణ, భరత, శత్రుఘ్నుల విగ్రహాలు నెలకొల్పుతామని, అలాగే ఆలయ ఆవరణలో శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జునస్వామి, కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాలను నిర్మించనున్నట్లు చెప్పారు. కొన్ని తరాల పాటు నిలిచి ఉండేలా రాతి కట్టుబడితో ఈ ఆలయాలను నిర్మిస్తామన్నారు. భక్తాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు సోమవారం వరకు కొనసాగుతాయన్నారు. మహోత్సవాల సందర్భంగా విశేష పూజలు, హోమాలు, యజ్ఞయాగాదులు వంటి దైవిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నామని, పండిత వేదాంతం రాజగోపాలాచార్య చక్రవర్తి ఆధ్వర్యంలో మహా క్రతువు జరుగుతోందన్నారు. 1961లో తన తల్లిదండ్రులు కొట్టు వెంకటేశ్వరరావు, సరస్వతీ తమ స్వగ్రామమైన గోపీనాథపట్నంలో ఈ గుడిని నిర్మించారన్నారు. అప్పటినుంచి ప్రతి ఏడాది గర్భగుడిలో మూలవిరాట్‌ను కదపకుండా అభివృద్ధి పనులు జరుగుతూనే ఉన్నాయన్నారు. తన తల్లిదండ్రులు కట్టిన గుడి చెక్కుచెదరకుండా ఆలయాన్ని పునర్నిర్మిస్తున్నామన్నారు. రామకోటి క్షేత్రం రామకోటి క్రతువును ఏర్పాటు చేశారన్నారు.ఇ టీవల తాను శృంగేరీ పీఠానికి వెళ్లగా అక్కడ శ్రీరామచంద్రుడి పట్టాభిషేకం సపరివార సమేతంగా ఉండటాన్ని చూసి ఈ ఆలయంలోనూ ఇదే రీతిలో ఉండేలా ఏర్పాటు చేశానన్నారు. ముక్కోటి ఏకాదశికి ఆలయ పనులన్నీ పూర్తి చేసి ఉత్సవాలు నిర్వహిస్తామని, కుంభాభిషేకంతో శ్రీరాముడు పట్టాభిషేక కల్యాణం చేయాలనే తలంపుతో ఈ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి వివరించారు. అనంతరం భక్తాంజనేయస్వామి విగ్రహానికి గోపంచామృతాలతో అభిషేకాలు చేశారు. కొట్టు సత్యనారాయణ దంపతులు, కొట్టు తాతాజి దంపతులు పూజల్లో పాల్గొన్నారు.

సీఎం ఆదేశంతో చెక్కుల అందజేత



బాధిత కుటుంబానికి చెక్కును అందిస్తున్న డీఆర్వో వెంకటేశ్వర్లు

ఏలూరు (మెట్రో): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల నూజివీడు పర్యటనలో తనను కలిసిన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఆర్థిక సహాయం అందించాలని యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు వ్యాధిగ్రస్తులు మహ్మద్ నస్రత్‌కు రూ.1 లక్ష, బి.ప్రత్యూషకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం చెక్కులను డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు సోమవారం రాత్రి తన కార్యాలయంలో అందజేశారు. కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి

ఆడుదాం ఆంధ్ర ఏర్పాట్లపై సమీక్షలో కలెక్టర్ పి.ప్రశాంతి



భీమవరంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పరికరాలతో కలెక్టర్ ప్రశాంతి తదితరులు

భీమవరం: క్రీడా నైపుణ్యాన్ని, క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారిని పెద్ద వేదికకు పరిచయం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పి ప్రశాంతి చెప్పారు. మంగళవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డితో కలసి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించిన సందర్భంగా ప్రశాంతి మాట్లాడారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తిగల క్రీడాకారులంతా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవం వచ్చేనెల 15వ తేదీ నుంచి 2024 ఫిబ్రవరి 3వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో కబడ్డీ, ఖోఖో, క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ వంటి క్రీడా విభాగాల్లో పోటీలుంటాయని, 15 ఏళ్లు పైబడిన పురుషులు, మహిళలు పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. పోటీలు సచివాలయం, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహిస్తారన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 1902 నంబర్‌కు కాల్ చేయడం ద్వారా లేదా సచివాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. క్రీడాకారుల పేర్ల నమోదును మూడు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అలాగే క్రీడా స్థలాన్ని సిద్ధం చేయడం, క్రీడాకారులకు, వీక్షించేవారికి వసతులు కల్పించడం, యాప్ అప్‌డేషన్ వంటి అంశాలపై పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. డీఆర్వో బి.శివన్నారాయణరెడ్డి, భీమవరం, నరసాపురం ఆర్డీవోలు బి.శ్రీనివాసులురాజు, అచ్యుత్ అంబరీష్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ మెహర్‌రాజ్, జిల్లా గ్రామ, వార్డు, సచివాలయాధికారి కేసీహెచ్ అప్పారావు, డీపీఓ జీవీకే మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌వోలు ఆందోళన విరమించాలి

- నేడు ఉదయం 11 గంటలకు వెబినార్ ఏర్పాటు
- వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు

ఏలూరు టౌన్: సామాజిక ఆరోగ్య అధికారులు (సీహెచ్‌వో) తమ ఆందోళనను విరమించుకోవాలని, ప్రజారోగ్య పరిరక్షణకు విధుల్లో చేరాలని వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలను అందించేందుకు 2019లో సీహెచ్‌వోల నియామకం చేపట్టామని, 2019లో 697 మంది, 2020–22లో 4,519 మంది, 2022–23లో 4,816 మందిని నియమించామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఐదు వేల జనాభాకు ఒక ఆరోగ్య ఉపకేంద్రం ఉండాలని, కానీ ఏపీలో ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో సుమారు 3 వేల జనాభాకు ప్రభుత్వం ఒక వైఎస్సార్ హెల్త్ క్లినిక్ మంజూరు చేసిందన్నారు. దీనిలో నియమితులైన సీహెచ్‌వోలను కాంట్రాక్ట్ విధానంలో ఒక ఏడాదికి నియమించారని, వారి పనితీరు ఆధారంగా కాంట్రాక్ట్ పునరుద్ధరణ ఉంటుందన్నారు. సీహెచ్‌వోలకు నెలకు రూ.25 వేలు వేతనంతోపాటు రూ.15 వేలు ప్రోత్సాహకాన్ని మొత్తంగా రూ.40 వేలు అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వం పోస్టులను భర్తీ చేసే క్రమంలో ఒప్పందంలో భాగంగా షరతుల్లోని నిబంధనలు వర్తిస్తాయని గుర్తు చేశారు. సీహెచ్‌వోల పనితీరు ఆధారంగానే ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. అయితే ప్రోత్సాహకంగా అదనంగా మరో 30 శాతం అందించేందుకు నిర్ణయించామన్నారు. ఏపీ ఎంసీఏ పేరుతో అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారని తెలిపారు. ప్రజారోగ్యాన్ని విస్మరించి ఆందోళనలు చేపట్టడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో రూ.40 వేలు ఇస్తుంటే, కర్ణాటకలో రూ.30 వేలు, తెలంగాణలో రూ.29,900, తమిళనాడులో రూ.19 వేలు, కేరళలో రూ.17 వేలు చెల్లిస్తున్నారనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు. సీహెచ్‌వోల డిమాండ్ మేరకు ఏడాదికి 15 రోజులు సాధారణ సెలవులు మంజూరుకు ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఈ పోస్టులు కొనసాగిస్తున్న తరుణంలో ఉద్యోగాల రెగ్యులరైజ్ అసాధ్యం అన్నారు. ఈనెల 29న రాష్ట్రంలోని 10వేల 32 మంది సీహెచ్‌వోలతో వెబినార్ నిర్వహిస్తారని, వాస్తవాలను గ్రహించి విధుల్లో చేరకుంటే, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని కృష్ణబాబు పేర్కొన్నారు.

మద్యం దుకాణంలో చోరీ

504 మద్యం బాటిళ్లు, రూ.26 వేల నగదు మాయం

దెందులూరు: పోతునూరు ప్రభుత్వ మద్యం దుకాణంలో ఆదివారం రాత్రి చోరీ జరిగి రూ.97,100 విలువైన 504 మద్యం సీసాలు, రూ.26 వేల నగదు అపహరణకు గురయ్యాయి. చోరీపై ఉద్యోగులు సోమవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం పోలీసులు, క్లూస్ టీమ్ మద్యం దుకాణాన్ని పరిశీలించారు. నిబంధనల ప్రకారం మద్యం విక్రయాల ద్వారా వచ్చిన సొమ్మును బాక్సుల్లో భద్రపరచాల్సి ఉండగా, ఉద్యోగులు అలా చేయకపోవడం గమనార్హం. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ హమీద్ తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని లారీ డ్రైవర్ మృతి



సుందర్రాజు మృతదేహం

చింతలపూడి: ఫ్యాక్టరీలో లారీ పార్క్ చేసి కిందికి దిగగా ట్రాక్టర్ ఢీకొనడంతో ఓ డ్రైవర్ మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. ఏలూరు మండలం వెంకటాపురం పంచాయతీకి చెందిన పల్లె సుందర్రాజు (66) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం లారీలో ఇటుకల లోడుతో చింతలపూడి మండలం సీతానగరం వెళ్లాడు. ఓ ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలో లోడు దించేందుకు లారీని పార్క్ చేసి కిందకు దిగుతుండగా అదే సమయంలో లారీ పక్కగా వేగంగా వచ్చిన ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో లారీ, ట్రాక్టర్ మధ్య చిక్కుకుని తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే అతనిని చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్లుప్తంగా

నిత్యాన్నదాన ట్రస్ట్‌కు విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు ఒక భక్తురాలి కుటుంబం మంగళవారం రూ. 1,01,116 విరాళంగా అందజేసింది. తాడేపల్లిగూడెంకు చెందిన టి.హరిలక్ష్మి ముందుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి, అమ్మవార్లను దర్శించారు. అనంతరం ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమచేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబానికి ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో నేడు మౌలిక వసతుల అభివృద్ధికి శ్రీకారం

తణుకు టౌన్: తణుకు – తేతలి మధ్య గల ఏపీ ఐఐసీ కు చెందిన పారిశ్రామిక వాడలో రూ. 9 కోట్లతో చేపట్టే మౌలిక వసతుల కల్పనకు ఈనెల 29వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆన్‌లైన్‌లో శ్రీకారం చుట్టనున్నట్లు తేతలి ఇండస్ట్రియల్ ఎస్టేట్ చైర్‌పర్సన్ వంకా రాజకుమారి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎస్టేట్‌కు సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో సమస్యల పరిష్కారానికి కార్యరూపంలోకి తీసుకొచ్చిన ముఖ్యమంత్రికి చిన్న పరిశ్రమల యజమానులు అభినందనలు తెలిపారు.

17 అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

తాడేపల్లిగూడెం రూరల్: మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం అంగన్‌వాడీ ఆయా, టీచర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. డివిజన్‌లోని 15 ఆయా, రెండు టీచర్ పోస్టులకు తాడేపల్లిగూడెం ఆర్డీవో కె.చెన్నయ్య, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సుజాతరాణి ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 34మంది అర్జీదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. తాడేపల్లిగూడెం, తణుకు సీడీపీవోలు సరస్వతి, ప్రమోద రాణి, సూపర్‌వైజర్లు దుర్గాభవానీ, డి.ఎస్తేరు రాణి, కే.విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

తాటాకిల్లు దగ్ధం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని మోదుగ గుంట గ్రామంలో మంగళవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా తాటాకిల్లు గద్ధమైన సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనలో కొనకళ్ల వెంకట్రావుకు చెందిన తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న తాడేపల్లిగూడెం ఫైర్‌సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. డాక్యుమెంట్లు, నగదు కాలి బూడిదైనట్లు సమాచారం.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్కే బాల ఈశ్వరయ్య, ఎం.చంద్రకుమారి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం బి.జ్యోతి, ఎ.ఎన్.ఎం డి.సుష్మలు తెలిపారు. స్థానిక సుబ్బారావుపేట భవిత దివ్యాంగుల శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న దివ్యాంగుల విద్యార్థులకు శీతాకాలంలో వచ్చే అంటు వ్యాధులు, ఆయా సమస్యలు అనే అంశంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తప్పనిసరిగా వేడి నీటిని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సత్యవతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిమితికి మించి స్కూల్ పిల్లలను తరలిస్తే చర్యలు

తణుకు: పరిమితికి మించి స్కూల్ పిల్లలను ఆటోల్లో తరలిస్తే చర్యలు తప్పవని తణుకు సీఐ ఎం.నాగరాజు హెచ్చరించారు. మంగళవారం తణుకు రోటరీ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సీఐ నాగరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో ఆటోల్లో తమ పిల్లలను స్కూల్‌కు పంపిస్తూ ఉంటారని అయితే ఆటోడ్రైవర్లు నిర్లక్ష్యం వీడి సురక్షితంగా వారిని గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. అతి వేగం, సెల్‌ఫోన్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తప్పనిసరిగా ఆటో డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ సమావేశంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

పథకాలకు అర్హతే ప్రామాణికం

- తాడేపల్లిగూడెం, తణుకు డివిజన్లలో ఉత్సాహంగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం


తణుకు అర్బన్: 8వ సచివాలయంలో సంక్షేమ పట్టికను ఆవిష్కరించిన దృశ్యం


ఇరగవరం: ఏలేటిపాడులో సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరిస్తున్న దృశ్యం


తాడేపల్లిగూడెం రూరల్: ఆరుగొలనులో మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్రకుమార్


తణుకు టౌన్: దువ్వ గ్రామంలోని 2వ సచివాలయం వద్ద అభివృద్ధి కార్యక్రమాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, తదితరులు


అత్తిలి: బల్లిపాడులో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


తాడేపల్లిగూడెం అర్బన్: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తణుకు అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద, బడుగు బలహీన వర్గాలకు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు ఒక చారిత్రాత్మకమని జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక 8వ వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా బలరామకృష్ణ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందుకుంటూ ప్రజానీకం ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, పార్టీ జెండాను, సంక్షేమ పట్టికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందరరామరాజు, రేలంగి రాంబాబు, ఎం.లలిత, వై.రామకృష్ణ, అభిషేక్, ఫహీమా, రంభ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తో అన్ని వర్గాలకు మేలు

ఇరగవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాలన రాష్ట్రంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారని, జగన్ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు అన్నారు. ఏలేటిపాడు, కాకిలేరు గ్రామాల్లో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీలో సంక్షేమ పథకాల బోర్డులను, వైఎస్సార్ సీపీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంత అవసరమో వివరిస్తు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయితంపూడి, కాకిలేరు, సర్పంచ్‌లు ఉప్పులూరి లావణ్య, ఉన్నమట్ల నాగమణి, ఎంపీడీవో ఎ శ్రీనివాస్ , ఏలేటిపాడు, ఓగిడి ఎంపీటీసీలు కోవ్వూరి విజయలక్ష్మీ , మారుమూడి భారతీ, ఈవోపీఆర్డీ నరసంహామూర్తి, అధికారులు, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, నాయకులు జవ్వాది రామోజి, కోవ్వూరి శ్రీనివాస రెడ్డి, నల్లమిల్లి బాలకృష్ణ రెడ్డి, సచివాలయ కార్యదర్శులు, బి లక్ష్మీ నారాయణ, సిబ్బంది, వలంటీర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు

తణుకు టౌన్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని ఎంపీపీ రుద్ర ధనరాజు చెప్పారు. మంగళవారం సాయంత్రం తణుకు రూరల్ మండలం దువ్వ గ్రామంలో 2వ సచివాలయం వద్ద నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలని అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అడ్డా బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పేదల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. మండల వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద పిల్లలను చదివే ప్రభుత్వ పాఠశాలను నాడు-నేడు పథకం ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటు అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ కరిబండి రాజేష్, మండల రైతు విభాగం అధ్యక్షుడు దండు వెంకట కృష్ణంరాజు, ఉప సర్పంచ్ కడియం వీర బాబు, ఎంపీటీసీలు పెనుమాక అశోక్, శ్రీనివాసు, ఈవోపీఆర్‌డీ ఏఎస్ఆర్ కోటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి నరశింహమూర్తి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు

అత్తిలి: ఎన్నికల సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేసి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ అన్నారు. మంగళవారం అత్తిలి మండలం కంచుమర్రు, బల్లిపాడు గ్రామాల్లో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా పైబోయిన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందిస్తూ, అన్నివర్గాల ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ లబ్ధిని చేకూర్చిందన్నారు. ఎంపీపీ మక్కా సూర్యనారాయణ మాట్లాడుతూ తణుకు నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు సారథ్యంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ జెండాను, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, జెడ్పీటీసీ అడ్డాల జానకి, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, జిల్లా ప్రచార కమిటి అధ్యక్షుడు పెన్మెత్స రామరాజు, మాజీ సర్పంచ్ ఆకుల పండుస్వామి, ఉపసర్పంచ్ తలారి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు గుబ్బల ఆంజనేయులు, ట్రస్టుబోర్డు చైర్మన్ తోట వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్‌లు ఆకుల బులినాగేశ్వరరావు, ధనుమూరి తాతాజీ, వైఎస్సార్‌సీపీ గ్రామపార్టీ అధ్యక్షుడు పెన్మెత్స వెంకటపతిరాజు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ సుంకర నాగేశ్వరరావు, దారం శిరీషా, అత్తిలి టౌన్ అధ్యక్షుడు పోలినాటి చంద్రరావు, తమ్మాబత్తుల సత్యనారాయణ, రంభ సూరిబాబు, కోరుకొల్లు వెంకట్రావు, కొమ్మర రామారావు, బొంతా యశోద, రాంపండు, చిటకన వెంకట్రావు, ఈవోపీఆర్డీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం జగన్‌తోనే సాధ్యం

తాడేపల్లిగూడెం అర్బన్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని స్థానిక 2వవార్డు టౌన్ కన్వీనర్ పత్తిమట్ల సావిత్రి తెలిపారు. మంగళవారం వార్డులో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంక్షేమంతో జీవించాలనే తపనతోనే జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. అభివృద్ధిని కాంక్షించే నియోజకవర్గ ప్రజలు వచ్చే ఎన్నికల్లో కొట్టు సత్యనారాయణను ఎమ్మెల్యేగా గెలింపించుకోవాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఎస్‌ఓ సురేష్, నాయకులు గుండుబోగుల నాగు, కర్రి భాస్కరరావు, కొలుకులూరి ధర్మరాజు, మారిశెట్టి రమణ, పట్నాల గణపతి, బొద్దాని శ్రీనివాస్, బోణం విజయనిర్మల, మేడపాటి చెల్లారెడ్డి, చిన్నిమిల్లి కాశి, బొద్దాని శ్రీనివాస్, కాకర్ల శ్రీనివాసు, బిందుకుర్తి ప్రసాద్, వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

తాడేపల్లిగూడెం రూరల్: అర్హత ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్రకుమార్ అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని ఆరుగొలను గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వలంటరీ వ్యవస్థకు ఎంతో గౌరవం ఇచ్చారన్నారు. వలంటీర్ పరిధిలోని 50 కుటుంబాలకు అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. 30 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ నాయకత్వంలో తాము పనిచేయడం గర్వంగా భావిస్తున్నామన్నారు. అనంతరం ఇంటింటికి తిగిరి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల బ్రోచర్లను పంపిణీ చేశారు. గ్రామ సచివాలయం వద్ద రూ.46,78,36,159లు విలువైన సంక్షేమ పథకాల బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా అప్పలరాజు, ఎమ్పీటీసీ నార్ని శంకరరావు, సొసైటీ చైర్మన్లు చిక్కాల సత్యనారాయణ, జడ్డు హరిబాబు, గుమ్మళ్ళ తాతారావు, నాయకులు వట్టూరి నాగేశ్వరరావు, సబ్బితి బ్రహ్మయ్య, గోపిరెడ్డి సత్యనారాయణ, అడపా వెంకన్న, చిక్కాల ఏడుకొండలు, వట్టూరి నరసింహమూర్తి, అడ్డాల వీరసత్యం, ఈవోపీఆర్‌డీ ఎం.వెంకటేష్, పంచాయతీ ఈవో సీహెచ్.శ్రీనివాస చంద్రరాజు, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం


అలంపురం సచివాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

పెంటపాడు: పేదల సంక్షేమం సీఎం జగనన్నతోనే సాధ్యమని ఎంపీపీ దాసరి హైమావతి పేర్కొన్నారు. మంగళవారం రాత్రి పెంటపాడు మండలం అలంపురం గ్రామంలో పార్టీ నాయకులు, ఏఎంసీ డైరెక్టర్ దెందుకూరి సూర్యనారాయణరాజు (సూరిబాబు) ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు పలు రాష్ట్రాల సీఎంలు కొనియాడుతున్నారన్నారు. జిల్లా, మండల వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు కైగాల శ్రీనివాస్, కట్టుబోయిన కృష్ణప్రసాద్‌లు మాట్లాడుతూ నవరత్నాలతో ప్రజలు మేలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గౌరవ అధ్యక్షుడు గుండుమోగుల సాంబయ్య, సచివాలయాల కన్వీనర్ మైలవరపు పెదబాబు, కొలనువాడ సీతారామరాజు, ములగాల రామసత్యనారాయణ(బాబ్జి), రాపాక కుమారి, గ్రామ కార్యదర్శి బేగ్, ఈవోపీఆర్డీ ప్రసాద్, శివారెడ్డి, గ్రామ వాలంటీర్లు, గృహసారథులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పూలేను యువత ఆదర్శంగా తీసుకోవాలి


అత్తిలిలో పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


తణుకులో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి

తణుకు టౌన్: మహాత్మ జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని తణుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీ అనిల్ కుమార్ చెప్పారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని మంగళవారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలే వర్ధంతి వేడుకలు నిర్వహించారు.

అత్తిలి: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావుపూలే అని ఎంపీపీ మక్కా సూర్యనారాయణ అన్నారు. జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా అత్తిలి కాలువగట్టుపై ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు, పార్టీ నాయకులు పోలినాటి చంద్రరావు, చిటకన వెంకట్రావు, కాసగాని అబ్బులు, రంభ రాంబాబు, గొర్లె రాము, కాపెల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

తణుకు అర్బన్: మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని తణుకు వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఆధ్వర్యంలో మంగళవారం పలు ప్రాంతాల్లో నిర్వహించారు. ముందుగా స్థానిక రాష్ట్రపతి రోడ్డులోని పూలే విగ్రహాలకు పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు పొట్ల సురేష్, తణుకు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగం ఆనంద్‌కుమార్, కుడుపూడి చంద్రరావు, సామంతుల అప్పారావు, డి.అభిషేక్, డోలా సింహాద్రినాయుడు, జిలాని, జయరాజు, కొఠారు రామాంజనేయులు, రంభ నాగేశ్వరరావు, వై.రామకృష్ణ, కట్టా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో

తాడేపల్లిగూడెం (టీఓసీ): సమాజంలోని దురాచారాలను అరికట్టేందుకు అహర్నిశలు పాటుపడిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతీరావు పూలే అని పలువురు బీసీ నాయకులు పేర్కొన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు కేశవభట్ల విజయ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు మంగళవారం పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా పూలే జీవిత విశేషాలను వివరించారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తుమరాడ చిన్న, యువజన అధ్యక్షుడు అత్తిలి బాబి, జిల్లా ఉపాధ్యక్షులు మారిశెట్టి నరసింహమూర్తి, కార్యదర్శి చొప్పా లక్ష్మణ్, నాయకులు చందక రమణ, పతివాడ సాయి, ఎం.చక్రి, బైరెడ్డి పండు, బి.ప్రసాద్, వై.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.